# తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

మంగళవారం
14
జులై - 2026
ఎడిషన్: 01
పేజీలు: 06
వెల: రూ. 6/-


## జానకి పాడడంతో నా స్థాయి మారిపోయింది- రామోజీ ఎంతో అండగా నిలిచారు



లలిత సంగీత దర్శకుడు పీవీ సాయిబాబా తన సంగీత జీవితంలో ఇటీవల కన్నుమూసిన గాన కోకిల ఎస్. జానకి, దివంగత మీడియా దిగ్గజం రామోజీ రావు అందించిన ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకన్నారు. జానకి తన పాటలు పాడిన తర్వాత తనకు సంగీత రంగంలో ప్రత్యేక గుర్తింపు వచ్చిందిని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రామోజీ రావు ఎంతో అండగా నిలిచారని తెలిపారు. జానకితో ఏర్పడిన పరిచయం తన జీవితంలో ఎన్నో అవకాశాలకు కారణమైందిని చెప్పారు.

## ఆ రోజే రాజకీయాల్లోకి ఎన్టీఆర్?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ జులై 18న రాజకీయాల్లోకి రానున్నారంటూ వస్తున్న వార్తలపై క్లారిటీ వచ్చింది. వీటపై స్పష్టతంచిన ఎన్టీఆర్ అభిమానుల సంఘం ఓ లేఖను రిలీజ్ చేసింది. ఆ రోజు నిర్వహించనున్న 'ఊరు-వాడ' కార్యక్రమానికి తారక్ పోలిసికల్ ఎంట్రీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇది ఒక సామాజక కార్యక్రమం మాత్రమేనని తెలిప్పింది.

## ధాంక్యూ 'పెదనన్న' - అఖిల్




అక్కినేని నటించిన రీసెంట్ మూవీ 'లెనిన్' థియేటర్లలో పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. జులై 10న రిలీజ్ అయిన లెనిన్ తొలి వీకెండ్‌ను కంప్లీట్ చేసుక్కుంది అఖిల్ కెరీర్‌లోనే భారీ కలెక్షన్ల దిశగా అడుగులు వేస్తుంది. ఈ నల్దొడ్లలాలో లెనిన్ విజయంపై అభినందనలు తెలియజేస్తూ మెగాస్టార్ చిరంజీవి తాజాగా తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## కృతజ్ఞతతో చెన్నైని వీడుతున్నా..




ఐపీఎల్ కోచింగ్ దిగ్గజంగా పేరొందిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ప్రయాణం ముగిసింది. 18 ఏళ్లు చెన్నై సూపర్ కింగ్స్ కోచ్‌గా సేవలందించిన ఫ్లెమింగ్.. 20వ సీజన్‌కు ముందు ఫ్రాంచైజీకి బైబై చెప్పాడు. సుదీర్ఘ సమయం ఎల్లో ఆర్మీకి శిక్షణనిచ్చిన ఈ న్యూజిలాండ్ వెటరన్.. వీడ్కోలు ప్రకటనలో భావోద్వేగానికి లోనయ్యాడు. చెన్నై జట్టుతో తన అనుబంధాన్ని. బృందంగా తాము సాధించిన విజయాలను ఈ సందర్భంగా అతడు గుర్తు చేసుకున్నాడు.

## ప్రవళిక జట్టుకు స్వర్ణం

### చైనాలో జరిగిన అథ్లెటిక్ పోటీల్లో నల్లగొండ అమ్మాయి సత్తా



హైదరాబాద్, ఆట ప్రతినిధి: చైనాలోని ఓరుమ్యిలో జరుగుతున్న ఆసియా అండర్-23 అథ్లెటిక్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ యువ అథ్లెట్ నారిమల్ల ప్రవళిక సత్తా చాటింది. ప్రవళిక, శ్రావణి, నోఫ్రిస్కా సాండ్రా మెల్ సఖ్యుతో కూడిన 4X400 భారత రిలే జట్టు.. 3:33.62 నిమిషాల్లో లక్ష్యాన్ని పూర్తిచేసి దేశానికి పసిడి పతకాన్ని అందించింది. ఈ పోటీల్లో చైనాకు రజతం, కజకిస్తాన్‌కు కాంస్యం దక్కాయి. కాగా ఈ టోర్నీలో భారతకు ఇదే తొలి స్వర్ణం కావడం విశేషం. నల్లగొండ జిల్లా దిండి మండలానికి చెందిన ప్రవళిక.. భైస్వాయు పర్లపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నది.

## లార్డ్స్‌లో నవోదయం..

### భారత అమ్మాయిల చారిత్రాత్మక విజయం




లార్డ్స్ టెస్టులో భారత అమ్మాయిలు అద్భుతం చేశారు. నాలుగో రోజు తొలి సెషన్‌లోనే ఇంగ్లండ్ మిడిలార్డర్‌ను పడగొట్టి చారిత్రాత్మక విజయంతో సంబురాలు చేసుకున్నారు. టీ20 ప్రపంచకప్ ఫైనల్యాన్ని మరిపించేలా.. 270 పరుగుల తేడాతో గెలుపొంది యావత్ భారతతాను పులకింపజేశారు. తొలి ఇన్నింగ్స్‌లోనే ఇంగ్లండ్ పాలిట విలన్గా మారిన పేసర్ క్రాంతి గుడ(2-54) రెండో ఇన్నింగ్స్‌లోనేవిష్ణులు చెలరడంతో అతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. యశికా భాటియా(113) రికార్డు శతకం.. స్మృతి మంధనను(70)ల బ్యాటింగ్ మెరుపులతో కుదేలైన ఇంగ్లండ్ ఘోర పరాజయాన్ని ముట్టగట్టుకుంది.